# జీవితపు మలుపుల్లో...



[illegible] వారం [illegible] అప్పటినుంచీ తన [illegible] మనసు [illegible] ానే వుంది. తన స్థానంలో [illegible] కలెక్టరు [illegible] నారాయణరావును నియమించారు. ఆ పేరులానే తనకు పరిచితురాలేమోనని మురళి అభిప్రాయం. అయినా కాకపోవచ్చు నని కూడా అనుకున్నాడు.

ఆ రోజే ఆమె వచ్చి రెస్టు హౌసులో ఉందట. కావలసిన ఏర్పాట్లన్నీ ఆఫీసువాళ్ళే

[illegible] గెస్ట్ హౌస్‌కి బయలుదేరేవాడు. ఆ సంధ్యా సమయంలో ఇంకొంచెం ముందుకే సాగిపోయాడు. అలా ఎత్తులో నిలబడి చూస్తుంటే చుట్టూ కనుపిస్తుంది. సంధ్యా చీకట్లు ముసురుకుంటే, విద్యుద్దీపాల కాంతిలో తీపిగా వెలిగిపోతున్న నాగార్జునసాగర్‌ని చూస్తుంటే ఇన్నిరోజులుగా తెలియనిబాధ. ఇక రెండురోజుల్లో ఆ ప్రదేశాన్ని వదలిపోవాలంటే కలిగింది.

ఊహ వికసించినప్పటినుండి విధి నడిపించిన విధంగానే తన జీవితం ఎన్నో మలుపులు తిరుగుతూ నడిచింది. నాగార్జునసాగర్ వచ్చి రెండుసంవత్సరాలు నిండుతున్నాయి. అందరూ తనను గురించి మంచివాడు, ముక్కుసూటిగా పోయేవాడు అని అభిప్రాయపడుతున్నా కొంతమంది బ్రతకనేర్చినవాడు కాదనే అభిప్రాయాన్ని స్థిరపరచుకున్నారు, కొంతమంది

## జ్యోతి

పెద్దలు బదిలీ ఆపుచెయ్యమంటున్నారు. ఆ ఆలోచనే తనకు నవ్వుతెప్పించింది. తను కేవలం కాలాని కనుగుణంగా నడవవలసిన మనిషేనని తనకు బాగా తెలుసు.

“బాబూ” పిలుపులో ఆలోచనల్ని తప్పించుకుని వెనక్కి తిరిగి చూసాడు,

“కొత్త అమ్మగారు మీకోసం ఇంటికాడ కాసుకున్నారు బాబూ” అన్నాడు ప్యూన్.

ప్యూన్ వెంటరాగా వెనుతిరిగి నడవసాగాడు మురళి. ఆ రోజు మధ్యాహ్నమే సూపరింటెండెంటు రాజు అన్నమాటలు గుర్తొచ్చాయి, “ఏ విషయంలోనయినా మగాడూ మగాడూ సర్దుకుపోవచ్చు ఆడవాళ్ళతో వేగడం కష్టం,” అని. ఇంకా ఎన్నో. అయినా నాలుగు రోజులయేసరికి అందరూ అలవాటుపడి సర్దుకుంటారు. ఆలోచిస్తూ పెద్ద పెద్ద అంగలేసుకుంటూ నడిచిపోతున్న అయ్యగార్ని చూసి దేవుడులాంటి అయ్యగార్ని వదలి పెట్టాలనే బాధతో కళ్ళలో నీళ్ళుతిరి

[illegible]

ఇల్లు చేరేసరికి చీకటి నలుప్రక్కలా
చుట్టుకుపోయింది. ట్యూబ్‌లయిట్లు దేదీప్య
మానంగా వెలుగుతున్నాయి. ఇల్లంతా
చక్కగా అలంకరించి పెట్టుకున్నాడు మురళి.
చదువుకునే రోజుల్లో ఎన్నెన్నో కోరికలుం
డేవి. హోదా కావాలనుకున్నాడు. వచ్చిం
అందరిచేతా అవుననిపించుకున్నాడు. ఆశ
వున్నా ప్రస్తుతం నిర్లిప్తతే మిగిలింది. ఏదో
నిర్వచించలేని వెలితి. సంతోషాన్ని మరొకరు
పంచుకోగల్గినప్పుడే దానికి నిండుదనం. సాను
భూతి ఉన్నప్పుడే దుఃఖం సమసిపోతుంది.
ప్రతీ అనుభూతీ తనతో తాను ఇముడ్చుకో
వలసి వస్తుంది. ఉత్సాహంగా ఇంటికొచ్చి
మెరిసేకళ్ళతో చూసే తనకు నాల్గు గోడ
తప్ప మరేం కనబడటం లేదని అనుకు
ప్పుడు ఎంతటి మానసిక వ్యధకు గురవు
తాడో ఆలోచిస్తే ఇంకా తన కెందుకు
భ్రమణం కలగలేదా అని అనిపిస్తుంది.

హాల్లో నడుమ వేసిన సోఫాలో జరీ
అకు పచ్చచీరతో, చీరతో కలిసే చో
మెడలో ముత్యాలదండతో ఏదో పుస్తకం
చూస్తూ కనబడిన స్త్రీ మూర్తిని చూసి
క్షణం నిలబడిపోయాడు మురళి. ఆ
ఏమూలో మిగిలి వున్న సందేహం తొ
పోయింది.

మురళి ఆమెకు నమస్కరించాడు.
తలెత్తి కనులార్పకుండా అతనివైపే చూస్తూ
తను కలగనడం లేదు కదా అని అను
వచ్చిన మంజు నారాయణరావు ‘నమస్తే’
అంది.

“కూర్చోండి. నేనే వద్దామనుకున్నా
మిమ్మల్ని. అదే స్త్రీలంటే నాకు
బెరుకు, అందువల్ల రాలేకపోయాను
సంజాయిషీ చెప్పుకుంటూనే కూర్చు
ఆమె కళ్ళల్లో ఆనందంతో కన్నీ
సాయి. పెదవులు వణికాయి. మరు
ఆమె ముఖ కవళికలు మారాయి
లేదు. మీకు ఆడదంటే చులకన

తప్పించి మరేమీకాదు'' అంది ఉక్రోషంగా.

"మిమ్మల్ని నేను గుర్తు పట్టలేదు నిజంగా. అప్పట్లో బక్కపల్చగా ఉండేవారు. ఇప్పుడు మనిషికితగ్గ లావుతో కనబడుతున్నారు." అన్నాడు.

'హుఁ'' అంది కోపంగా.

"మనలో ఎన్నో ఉంటాయి. ప్రస్తుతం మనం బాధ్యతాయుతమైన పనులలో నియమించబడ్డాం. చిన్నప్పుడు ఇప్పుడు ఎన్నో మార్పు లుంటాయి. బయట పొంచి పొంచి ఉండి వింటారు. మానవ సైజం తెలీనిదేముంది. వాళ్ళ కోసమన్నా మనం వైషమ్యాలు మర్చి పోయి ఓ పదినిముషాలు ఓపిక పడితే మన తగాదాలు మర్చిపోతాయి. ఇంకొక్క ఇరవై నాలుగు గంటలలోపిక పడితే మళ్ళీ మీకూ నాకూ కొన్ని వందల మైళ్ళదూరం ఏర్పడిపోతుంది. మామూలు మనుషుల్లా మాట్లాడుకుందాం ప్లీజ్" అన్నాడు.

"మాట్లాడటానికేం ఉంది" అంది తగ్గు స్వరంతో.

"ఏవిషయంలో మీరెక్కడకు మాట్లాడ్డానికి వచ్చారు?" అక్కడి ప్రశ్నకు సమాధానం ఉంది మంజుదగ్గర. కాని దుఃఖంతో మాట పెగలలేదు.

"మీరు పెళ్లిచేసుకోలేదా?"

"చేసుకోరా అని అడిగేస్తే పోతుంది ఒక సారిగా" అని నవ్వాడు సిగరెట్ వెలిగించుకుంటూ.

"ఈ సిగరెట్లెప్పటినుండి?" అప్రయత్నంగా అడిగింది.

"మీరడగవలసిన ప్రశ్న కాదది. అయినా అతిథులు కనుక సమాధానం చెబుతున్నాను" అంటూ లేచి కిటికీ తెర పూర్తిగా కప్పి వచ్చాడు జల్లుకొడుతుంటే.

"ఒంటరి జీవమనేది చాల భయంకర మయినది. ఒంటరితనాన్ని భరించడం మొదటి మొదట్లో అలవాటయినా ఈ మధ్య భరించలేనంత ఆనమానం వస్తోంది. ఆలోచనలు రాకుండా ఒంటరితనానికి తోడుగా ఓ సిగరెట్ వెలిగిస్తే ఏదో ధయిర్యంగా వుంటుంది. అందుకని అలవాటయింది" అన్నాడు.

వర్షం ఎక్కువయిపోయింది. ఒక్కసారిగా లైట్లు ఆరిపోయాయి. చుట్టూ చీకటి. మురళి సిగరెట్ మాత్రం ఎర్రగా వెలుగుతూంది. మంజు మౌనంగా కన్నీళ్ళు కారుస్తూంది.

"మీ రెందుకలా బాధపడుతున్నారు?" అని అడగడం, వెంటనే పెద్ద ఉరుము ఉరిమింది. మెరుపులు ఉరుములు ఎక్కువయ్యాయి.

ఉలిక్కిపడింది మంజు.

"ఒంటరిగానే వచ్చారా" మళ్ళీ సంభాషణ కదిపాడు.

"ఒంటరితనానికి అలవాటు పడిపోయాను. నేను స్థిరపడిన తర్వాత ఎవర్నైనా పెంచుకుంటాను."

"ఒక అనాధను చేరదీసి జీవనోపాధి కల్పిస్తారన్నమాట."

"లైట్లు రావేమో ఈ రాత్రికి."

మౌనం రాజ్యం చేసింది. జవాన్లు హడావుడిగా తిరుగుతూ అన్ని గదుల్లో క్రొవ్వొత్తులు పెట్టారు నాలుగు మూలలా. ఆ వెలుగులో ధయిర్యంగా మంజును చూశాడు మురళి. గతమంతా పుటలు తెరుచుకుని, మురళి కళ్ళముందు మెదిలింది.

* * *

ఉస్మానియా యూనివర్శిటీలో తను ఎమ్.ఎ. ఫయినలియర్‌లో ఉన్నాడు. జూనియర్సు వచ్చి చేరారు. సీనియర్సులో అందరూ కలివిడిగానే ఉన్నారు. తనే తన క్లాసువాళ్ళ సంగతే పట్టించుకోడు. ఇక కొత్తవాళ్ళ తన జోలికేం రాగలరు అనుకున్నాడు. తనధ్యేయం ఒక్కటే. ఎలాగయినా ఐ. ఏ. ఎస్. అయిందనిపించాలి. ఆ లక్ష్యంతోనే తన బ్రతుకు చిన్నదే అయినా నెట్టుకొస్తున్నాడు. అమ్మా, నాన్నా పోయారు. అమ్మపోయేసరికి మూడేళ్ళవాడట. తను స్కూలుఫయినల్లో వుండగా నాన్నకూడ పరలోక గతులయ్యారు.

ఎవరూ దగ్గరవాళ్లు కూడ చేరదియ్యలేదు తనను. ఇంకేం లేదు లోకంలో అని తనకని పించింది. ఏంచెయ్యాలో తోచని శూన్యంలో పడి కొట్టుకుంటున్న తనకు శ్యామ్రావు మాష్టారి అండ లభించింది. మాష్టారు తనకు తోడునీడగా నిలిచి. ఉన్న యిల్లు అమ్మిపెట్టి ఆ డబ్బు బాంకులో వేసారు. చదువుకునే బీదవాళ్ళకు నిజామ్ సాయం చేస్తాడని తెలిసి ఆయనే అవస్థపడి అదికూడ తెప్పించి స్కాలరుషిప్పు యిప్పించారు. చదువులో తనెప్పుడూ మొదటివాడుగానే ఉండేవాడు.

* * *

తను బి. ఎ. చదువుతూ సెలవుల్లో మాష్టారు దగ్గిర కెళ్తుంటే శ్యామ్రావుకే యోచనా లేకుండా ఇతగాడిని చదివించాడంటావా? రోగిష్టి పద్మకు వరుడు — సాయం చేశాక తనమాట కాదనగలడా అని ఎత్తు" ఎవరో అన్నమాటలు వినబడ్డాయి. బహుశః కావాలనే తనకు వినబడేట్టు అని ఉంటారు.

ఆయన అనుక్షణం మురళికి దేవుడిలానే కనుపించారు చిన్నప్పుడు. ఇప్పుడు మూర్తీభవించిన మానవత్వం అనుకుంటాడు.

మీరు నిజంగా దేవుడిలాంటివారు మాష్టారూ అని చేతులెత్తి నమస్కరిస్తే "పోరా మురళీ నా కళ్ళముందు పుట్టి నాచేతుల్లో పెరిగి నన్నే పొగుడుతున్నావు" అని అనిర్వచనీయమైన తృప్తి పడేవారు. ఆయనకు భార్యలేదు. ఒక్కగానొక్క కూతురు పద్మకోసమే తను బ్రతుకుతున్నానని ఆయన చెప్పినా నా కోసమే ఆయన అన్నాళ్ళూ బ్రతికారనుకుంటాడు మురళి. నాన్నగారికి స్నేహితుడు ఆయన - అని మాత్రమే అనుకొనేవాడు ఆయనగురించి, ఆయనే తనకు అన్నివిధాలా సాయంచేసేసరికి దేవుడు లాంటివాడని పించింది మురళికి.

* * *

"పరీక్షలు బాగా వ్రాశావా నాయనా'' అని వసారాలో పడుకొని ఉన్న మాష్టారు ఎదురొచ్చి ఆప్యాయంగా అడుగుతుంటే మురళిగొంతు కృతజ్ఞతతో నిండిపోయి మాటపెగిలిరాలేదు.

"పాసవుతాను మాష్టారూ. మీ ఆశీర్వాద బలంవల్ల క్లాసుకూడ రావచ్చును."

మాష్టారి రుణం ఎలా తీర్చుకోగలనా అని మురళికెప్పుడూ ఆలోచనే. ఉద్యోగం ఊరిలో అడుగుపెడుతూనే విన్నమాటలు చికాకు కల్గించినా తనకు మేలేచేసింది. పద్మను తను వివాహమాడితే? రాత్రి భోజనానికి కూర్చునేలోగా తర్జన భర్జనపడి మనసు దిట్టంచేసుకుని నిర్ణయానికొచ్చాడు.

"మాష్టారూ! పద్మ ఏం చదువుకుంది?"

"ఏం నాయనా! చదువు చెబుతావా?" అని నిర్మలంగా అడిగిన ఆయనకు ఏం సమాధానం చెప్పాలో అర్థంకాలేదు.

గొంతుపెగుల్చుకుని "మాష్టారూ, పద్మను గురించి వినడమేగాని ఎప్పుడూ చూడలేదు" అన్నాడు.

"నాయనా! చూసి ఆనందించే దయితే చూడవచ్చునుగాని .... "

"అదేం మాష్టారూ?"

'దానికి చిన్నప్పటినుండి గుండెజబ్బుంది. పదిహేడో ఏట చనిపోతుందని జ్యోతిష్యులు చెప్పారు. ఈ సంగతి దానికెలా తెలిసిందో మందు త్రాగమంటే త్రాగదు. ఖులాసాగా తిరగలేదు. నే చెయ్యి కాల్చుకోడంచూసి కళ్ళ నీళ్ళు పెట్టుకుంటుంది. లేచివచ్చి పనిలో ఏ కొంచెం సాయపడ్డా మరునిమిషంలో విపరీతమయిన బాధపడుతుంది, ఇదీ వరుస, దానికి పదిహేడో సంవత్సరం జరుగుతోంది."అన్నారాయన కళ్ళ నీళ్ళతో.

" మాష్టారూ, ఈ కలియుగంలో మీరు జ్యోతిష్యం నమ్మడమేమిటి? పోనీ వైద్య సౌకర్యం ఎందుకు కల్గించకూడదు? మీరింత మూర్ఖపు పని చేశారేమండీ?" అని నాలుక కరుచుకున్నాడు,

మాష్టారు గంభీరంగానవ్వారు. నీవు మాకంటే ఎక్కువ చదువుకున్నవాడివి. అందులోనూ పట్నవాసంలో పదిమందిమధ్య మెలిగి విజ్ఞానం సంపాదించినవాడివి. నీకు పొరపాటుగా కనిపించవచ్చుగాని బాబూ నమ్మకాల

వేడి నాలోనూ, పద్మలోనూ జీర్ణించుకు పోయాయి. ఇక ఇవి సడలవు" అన్నారు శ్యామలారావు మాష్టారు.

భోజనం చేసి ఓగంట అలా ఆరుబయట తిరిగివచ్చి 'మాస్టారూ' అన్నాడు చొక్కా వంకెకు తగిలిస్తూ,

"ఏం నాయనా!" అన్నారాయన.

"మీరు మన్నిస్తే ఒక్కమాట మాస్టారూ."

ఆయన కనుమానం వచ్చింది పట్నంలో ఎవర్నయినా ప్రేమించాడేమోనని. ఆయన నిష్కల్మషంగా "చెప్పు మురళీ" అన్నారు.

మురళి మాటలకోసం తడుముకోవలసి వచ్చింది. తానిది వరకెన్నడూ ఏ స్త్రీ గురించీ ఆలోచించలేదు. పెళ్లి అనేమాట తలలో కూడ తలపెట్టలేదు. స్త్రీ పురుషులు పవిత్రంగా వివాహబంధంలో బంధింపబడతారని మాత్రమే తెలుసు. ఒకరి కొకరు తోడు కావాలని. ఆ తోడుకోసమే పెళ్లి అనే తతంగమని అతననుకునేవాడు. ఇప్పుడనిపిస్తోంది. పెళ్లి అనేది మాటమాత్రమయినా మనిషిలో ఉత్తేజాన్ని కలిగిస్తుందని. కేవలం తోడు నీడగా, మిత్రుల్లా ఉండగలిగితే — తను రోగిష్టి పద్మతో ఎలా కాపురం చెయ్యగలడు?

తెచ్చిపెట్టుకున్న నవ్వుతో ధయిర్యాన్ని కూడదీసుకుంటూ "మాస్టారూ! మీ కభ్యంతరం లేకపోతే పద్మను నేను వివాహం చేసుకుంటాను" అని అన్నతరువాత హాయిగా నిట్టూర్చ గలిగాడు.

మాస్టారు నిండుగా నవ్వారు. మంచం మీద పడుకొన్న వారల్లా లేచి కూర్చుని "అలా బయట కూర్చుందాం పదనాయనా" అన్నారు. ఆయన మాట మురళికి శిరోధార్యం.

"నాకు ఋణపడిఉన్నానని నీ వభిప్రాయ పడుతున్నావు మురళీ. ఆ ఋణాన్ని ఈ రూపంలోనయినా తీర్చుకోడానికి ప్రయత్నించాలనుకుంటున్నావు కదూ. ఋణంఏమిటి? నాకూ ఓ కొడుకుంటే ఇలాగే చేసే వాడిని కాదా? కాదంటే పరాయివాడవై పోయావు. ఇంతకూ నా సొమ్ము నీకేం పెట్టలేదు. నీకున్న దానినే సన్మార్గాన నీకై వెచ్చించాను నాయనా! అంతే" ఆయన గంభీరంగా చెప్పి ఊరుకున్నారు.

"కాదు మాస్టారూ! నా తృప్తి కోసమైనా మీరు పద్మను నా కిచ్చి వివాహం చేస్తే పద్మకు ఏ బాధా కలుగకుండా పువ్వుల్లోపెట్టి పూజిస్తాను, ఆమె జబ్బు నయం చేయిస్తాను."

"ఉద్రేక పడకు మురళీ! గుండె జబ్బున్న వాళ్ళకు ఏవిధమయిన చైతన్యం కలుగ జెయ్యకూడదని అనుభవజ్ఞులందరూ చెబుతారు. భార్యాభర్తల సమాగమంవల్ల బలహీనమయిన గుండెపగిలిపోతే! కాకపోయినా మురళీ ఉజ్వలంగా వెలగవలసిన నీ జీవితం ఓ అమాయకురాలి తృప్తికోసం ఎందుకు వ్యర్థపరుస్తావు నాయనా!"

"కాదు మాస్టారూ! పద్మ సంతృప్తి పడుతుందంటే నేను దేనినీ లెక్క చెయ్యను. మీరు తృప్తిగా ఉంటే చాలు మాస్టారూ ఆమెను నేను వివాహం చేసుకుంటాను."

"పిచ్చి తండ్రీ! నన్నర్థం చేసుకోవేమయ్యా! లోకులనేవాళ్ళు వాళ్లిష్టం వచ్చినట్లు మాట్లాడుతారు ఇప్పుడు నీ కోరిక తీరుస్తే వాళ్ళందరూ నన్ను వేలెత్తి చూపరూ! నా కూతురి సుఖంకోసం నిన్ను ఎలాగా వాడుకుంటున్నానని. కాకపోయినా మురళీ నీవు సర్వదా సుఖంగా ఉండాలని మనసారా కోరుకునే నన్ను ఇలా ప్రలోభపెడతావెందుకు? నీవు ఇంకా చదువుకోవాలి, పెద్దపదవి నిర్వహించగలవని నీ చేతిలో ఉంది. నా ఆశయం సిద్ధించనీ నాయనా!" అని మృదువుగా భుజం తట్టారు.

"మాస్టారూ! నన్ను నమ్మండి, స్త్రీ జీవితంలో వివాహం కావాలనే కోరుకుంటుంది. నేను దేనికీ అభ్యంతరపెట్టను. ఆమెను భార్యగా చూసుకుంటాను. ఆమె జోలికెళ్ళను. నన్ను మనిషిగా చేసిన మీకు ఈ సుఖాన్ని కల్గించనివ్వండి.' అని పాదాలు పట్టుకున్నాడు.

శ్యామలరావుగారు చెమర్చిన కళ్ళతో "నీవు, పద్మ నాకు రెండు కళ్లు నాయనా, ఆమెను వివాహం చేసుకోకుండా బాగుచేయించు, పెళ్లిసంగతి తరువాత చూడవచ్చు." అన్నారు.

"అంతే చాలు మాస్టారూ'' అని ఆనంద సాగరంలో మునిగిపోయాడు మురళి.

శ్యామలరావుగారి ఆలోచనలు బరువుగా భారంగా ఉన్నాయి. మురళికి ఒకటే ఆలోచన. ఇన్నాళ్ళకు తనుకూడ మనిషి ననిపించుకోగలుగుతున్నాడు.

* * *

శ్యామలరావుగారు దగ్గరగా వేసిన తలుపులు తోసి లోపలకొచ్చి "నిద్రపో నాయనా! అని కునుకుతీసేందుకు ప్రయత్నించారు.''

పద్మను చూడాలని మురళికి కోరిక బలంగా కలిగింది. మాస్టారు ఏమన్నా అనుకుంటారేమో అని భయం, అయినా లేచివెళ్ళాడు. తానెన్నడూ ఆమెనిచూడలేదు. భావి జీవితేశ్వరిని ప్రపత్రిదమంగా చూడబోతున్నాడు. గుండెలు దడ దడ మంటున్నాయి.

పద్మ దగ్గరకెళ్ళాడు. చిన్న దీపపు వెలుతురులో ఆమె ముఖం కనబడుతోంది, పద్మ ఎంత అందంగా ఉందీ అనుకున్నాడు. మాస్టారు కూడా లేచి వచ్చి గుమ్మంలో నిలబడి ఉన్నారు.

ఆమె ప్రశాంతంగా నిదురపోతోంది లోకంలోని పాపమేదీ ఆమెదరి చేరనట్టుగా. ఆమె తల నిమురుదామనిపించింది, ప్రేమ అనేది గుడ్డిదని అతని కప్పుడే తట్టింది, తల నిమురుదామని చేయి ముందుకు సాగించి, మాస్టారు వారిద్దామనుకున్నారు. ఏదో అజ్ఞాత శక్తి ఆపేసింది. ఆమె లేస్తే ఆ సంతోష వార్త చెబుదామనే తహతహ ఎక్కువయింది మురళిలో. పద్మ తలపైచేయి వేశాడు. ఆమెలో చలనంలేదు.

"మాస్టారూ! " అప్రయత్నంగా అరిచేశాడు. మాస్టారు ఒక్క గంతులో మంచం దగ్గరికొచ్చి దీపం వత్తి పెద్దగా చేశారు.

ప్రశాంతంగా నిద్రపోయింది. ఆమె ప్రాణమనంత వాయువులో కలిసిపోయింది. పిచ్చివాడిలా రోదించాడు మురళి. ఎంత సేపటిలో పెంచుకున్న మమత అది? మాస్టారు గొణిగారు.

"ప్రశాంతంగా నిద్రపోతోంది పిచ్చితల్లి! నిద్రపోనీ నాయనా! మనం లేపడానికి ప్రయత్నించి వ్యర్థం. ఒకవేళ మనం ఆమెను లేపగలిగితే మానవ మాత్రులం ఎలా అవుతాము" ఆయన కంటివెంట ఒక్క కన్నీటి చుక్క కూడ రాలేదు.

"భగవద్గీత తీసుకురా నాయనా!" అని పంపారు.

మురళి లేచివెళ్ళగానే ఆమె ముఖాన్ని తడిమారు వణుకుతున్న చేతులతో, నుదుట చుంబించారు. వెచ్చటి కన్నీరు బొట్లుబొట్లుగా టపటపమని రాలాయి ఆ విగతజీవిమీద. గీతా పారాయణం జరిగింది.

తనలో ఏదో భాగం పోయినట్టుగా బాధపడ్డాడు మురళి. తెల్లవారింది. మాస్టారుగంభీరంగా-కూతుర్ని అగ్నిదేవుడి కర్పించి మౌనంగా ఇంటికి తిరిగి వచ్చారు.

మురళి ప్రశ్న మురళికే మిగిలింది. రాత్రి తమ మాటల సారాంశం చూచాయగా పద్మ విని ఉంటుంది, ఆ చైతన్యావస్థలోనే ప్రాణాలు కోల్పోయింది పద్మ. ఆ ప్రసక్తి మాస్టారి ముందు తేవడానికి సాహసించలేదు.

* * *

తెల్లవారింది మళ్లీ. మాస్టారు ప్రయాణాని కన్నీ సర్దుకున్నారు.

"ఈ బంధమే వున్నన్నాళ్లు బ్రతికేలా చేసింది మురళీ ఇప్పుడే భవబంధాలు లేవు నాయనా. తీర్థయాత్రలు చేయనీ"

"నన్ను వదిలేస్తే నే నొంటరినయిపోతాను మేస్టారూ" దీనంగా వేడుకున్నాడు.

"మన్నించు మురళీ. నన్ను వెళ్ళిపోనీ. దైవాన్ని కొలుచుకుంటూ కాలం గడపనీ. జీవించివుంటే నువ్వెక్కడున్నా దర్శించుకుంటాను బాబూ" అని అన్నారు.

[illegible] ఆ ఊరిలో బంధాలు తెంచుకుని, మురళికి ఆయన చెప్పింది ఒకటే. "నీవు పెద్దవాడివవ్వాలి, జీవితంలో ఎప్పుడూ నిరాశపడి నిర్లిప్తత పెంచుకోకు. ప్రయత్నంతో అన్నీ సాధించగల ప్రతిభ నీకుంది. పద్మ ఆత్మను శాంతపరిచావు. నేను చేయలేనిపని నీవు చేయగలిగావు. మరి నా ఆత్మశాంతి కోసం నీ జీవితాన్ని మూడు పూవులు ఆరు కాయలుగా సంతోషంగా గడుపుకో." అని ఒట్టు వేయించుకున్నారు. రైలు మార్గాలు వేరయ్యాయి. మాస్టారు వెళ్ళేబండి ముందుకు సాగిపోయింది. అక్కడే నీళ్ళునిండిన కళ్ళతో నిలబడిపోయాడు మురళి వచ్చే రైలుకోసం ఎదురుచూస్తూ.

♦ ♦ ♦

హైదరాబాదులో మూడు సంవత్సరాలుగా చదువుతున్నా ఎవరితోనూ సన్నిహితత్వాన్ని పెంచుకోలేకపోయాడు మురళి. అతని స్వభావమే అంత. కలసి మెలసి, అందరితోనూ కాపోయినా కొందరితో నయినా లేకపోవడం వల్ల స్నేహితులంటూ చెప్పుకోదగ్గ వారెవరూ అతనికి లేరు; బి. ఏ. రిజల్ట్సు తెలిసిందాకా ఇంకా, రెండు నెలలయినా తను గడపాలి, అంతవరకు తను నగరంలో ఉండాలంటే తనకు ఇక మిగిలిన వెయ్యి రూపాయిల్లో చెప్పుకోతగ్గ మొత్తమే ఖర్చవుతుంది. తరువాత తను రెండేళ్ళు ఎం. ఏ, చదవాలంటే అప్పుడు ఉపాధిఎలా? మాస్టారిని వదిలి హైదరాబాదుచేరుకున్న మురళికి అన్నీ సమస్యలే ఎదురయినాయి. సతతంతో పడుకుని ఆలోచిస్తున్న మురళికి మాస్టారు వెళ్ళే ముందు ఇచ్చిన చిన్న పెట్టె విషయం జ్ఞప్తికొచ్చింది. దానిలో ఏముందో కూడా చూడకుండా అలానే తనపెట్లో పెట్టుకున్నాడు. చూడాలనిపించింది. తెరిచేసరికి మురళికి కళ్ళనీళ్ళుబ్బాయి. ఆయన దైవతుల్యుడు. నా కష్టాలు ముందుగనే ఊహించి ఈ సహాయం చేశారు, అని తలచుకుని మాస్టారు చేసింది సరిఅయిన పనికాదని మధనపడ్డాడు.

ఏం [illegible], [illegible] తప్పు తలుచుకుంటే ఎదురయ్యే చదువు కళ్ళ ముందు మెదిలింది. రెండు బంగారు గాజులు, ఒంటిపేట గొలుసు, చెవుల కమ్మలు, పుస్తెల త్రాడు. మాస్టారి భార్యవి కాబోలు. వాటినెలా అమ్ముకుంటాడు? ఏం చెయ్యాలి? దారితోచ లేదు.

బలవంతంగా మనస్సు నణచివేసుకుంటూ ఒక కొట్లో గాజుల జత అమ్మబోయేడు. కొంటున్న మనిషి తనను మాటల్లో పెట్టి ఒక్క నిముషం అంటూ వెళ్ళి ఫోన్ చేసి వచ్చాడు. ఆ లోపలే పోలీసు వేన్ వచ్చింది మర్యాద నిలుపుకుంటూ వాళ్ళచేత తోయించు కోకుండానే వాళ్ళవెంట పోలీసు స్టేషన్ కెళ్ళాడు.

ఊహించని పరిణామం ఎదురయ్యేసరికి మనిషి బెంబేలు పడిపోయాడు. దానికి తగినట్టే. తన దగ్గరే మిగిలిఉన్న నగలు పోలీసుల అనుమానాన్ని దృఢపరిచాయి.

దోషిని కానని చూస్తున్న మురళి జాలి చూపులు ఇన్స్పెక్టర్‌కి దొంగ చూపుల్లానే తోచాయి.

"ఎప్పటినుండి ఈ వ్యాపారం?" అధికారయుతంగా ప్రశ్నించాడు పోలీస్ ఆఫీసర్.

"ఏ వ్యాపారం సార్!"

"ఆన్సర్ టు ది పాయింట్. డొంక తిరుగుడుగా వాగకు"

"సార్ నన్ను నమ్మగలరా ప్లీజ్. మీరు వెరిఫై చేసుకోవచ్చును ఇవి మా మాస్టారు నా కిచ్చిన సొమ్ములు. నేను ఇక్కడే బి. ఏ. చదివాను. మా వూరు వరంగల్ కవతల పల్లెటూరు. నాకు మా మేస్టారు తప్ప ఎవరూ లేరు." అన్నాడు ముఖాన్ని చేతుల్లో దాచుకుంటూ. ఇనస్పెక్టరు అందరనూ వెళ్ళిపొమ్మని సయిగ చేశాడు.

ఏదీ దాచకుండా ఆయనతో చెప్పాడు. పద్మను పెళ్ళి చేసుకుందామనుకున్న సంగతి తప్ప.

ఇనస్పెక్టరు బాధగా చూశాడు, "నీకు

టు త్రిగడవడానికి సొమ్ములు అక్కరకొచ్చాయ్ వచ్చిందా? ఉద్యోగం చేసుకోకూడదూ! ట్యూషన్లు చెప్పుకోవచ్చునే."

'లేదు బాబుగారూ. ఈ రోజే ఊరినుండి వచ్చాను, ఇంకా ఏ ప్రయత్నమూ చేయలేదు, అంతవరకు రోజులు గడవాలికదా" అన్నాడు తలదించుకొని. "నన్ను ఆలోచించుకో నివ్వండి.''

"చూడవయ్యా వయసు అటువంటిది ఆలోచనలు అంటూ తలెత్తితే నిన్ను తినే స్తాయి. నాతో మా ఇంటికిరా. మా పిల్లలకు ట్యూషన్ చెబుదువు గాని."

"థాంక్యూ సార్!" అని అనడంకంటే ఎక్కువ మాట్లాడలేక పోయాడు మురళి.

''నీ సామానులెక్కడ వున్నాయి?"

"సత్రంలో."

''అవి తెచ్చుకో." అలా అంటూనే కాగితంమీద ఏదో వ్రాసి ఒక కానిస్టేబుల్‌ని పిలిచి ఇచ్చాడు.

"త్వరగా తెమల్చుకురా నేనిక్కడే వుంటాను."

అనాలోచితంగా వస్తువులు ఆయన చేతిలో పెట్టి పోలీసుతోపాటు జీప్‌లో ఎక్కాడు.

గదిలో కెళ్ళేసరికి పెట్టిలేదు. పక్కచుట, పంచె మిగిలింది. హడావుడి చేస్తున్న పోలీసును వారించి అవే చేతబట్టుకొని సత్రం వదిలాడు మురళి.

• • •

జీపులో భర్తతోపాటు దిగిన కొత్తమనిషిని చూసి సుభద్రమ్మ కళ్ళు ఒక్కక్షణం మెరిసాయి.

''ఎవరండీ" అంటూ ఎదురు వచ్చింది.

''నాకు తగిందానివే నువ్వు. ఆరా తియ్యడం మొదలు పెట్టావా"

"చెబుదురూ"

"మనవాళ్ళకు ట్యూషన్ చెప్పేందుకు తెచ్చాను."

తండ్రిమాటలకు పెద్దమ్మాయి సుమ నవ్వుకుంది. ఇంకా నయం ముక్కుకు తాడుపోసి లాక్కొచ్చానననలేదు: అనుకుంది.

ప్రాతిక రూపాయలు. ముగ్గురికి అన్ని సబ్జక్ట్సు చెప్పాలి. ఆయన పెట్టిన షరతు లన్నీ అంగీకరించాడు మురళి. గరాజ్ లో ఉండవచ్చునన్న ఆయన కరుణార్ద్ర హృదయానికి ఎలా కృతజ్ఞత తెలుపుకోవాలో అర్థం కాలేదు మురళికి.

"ఇదంతా మీ ఆశీర్వాద బలం మాస్టారూ." అని గొణుకున్నాడు. చటుక్కున పద్మ గుర్తుకొచ్చింది. లైట్ లేకుండా కిటికీలోనుండి వెన్నెలను చూస్తుంటే పాల వెన్నెల రంగు పద్మది అనుకున్నాడు. ఏ రంగైతేనేమి మట్టిలో కలిసిపోయింది పద్మ. నిట్టూర్చి ప్రక్కకు తిరిగాడు.

"లయిటుందోయ్!" అంటూ స్విచ్ వేశారు నాగభూషణరావుగారు.

"థాంక్యూ సార్" అనాలోచితంగానే అన్నాడు లేచి నిలబడుతూ.

వాని అవసరం ఏమిటి తనకిప్పుడు? ఆ మాటే బయటికన్నాడు కూడ. ఆయన ప్రతిగా నవ్వారు. ఆ నవ్వు మాయకముందే వెళ్ళిపోయారు కూడ.

మురళి గురించి వాకబు చేయించినమీదట అన్నీ నిజమని తెలిసాక తను తప్పుపని చెయ్యలేదని తృప్తిగా నిట్టూర్పు విడిచారు నాగభూషణరావుగారు.

పిల్లలకు పాఠాలు మొదలు పెట్టాడు. శెలవుల్లో వాళ్ళమనసంతా ఆటలమీదే. వాళ్ళనాకట్టుకుని పాఠాలు చెప్పడం కష్టమే. అయినా వాళ్లు త్వరలోనే మురళికి చేరువయ్యారు. ఉదయం లేవగానే మొక్కలకు నీళ్ళుపోస్తూ కనపడ్డారు నాగభూషణంగారు. ఆరోజు నుండి తోటనుకూడ చూసుకుంటున్నాడు. భవిష్యత్తు గురించిన ఆలోచనలు నిలువునా దహించి వేయకుండా మొక్కలతో కొంతసేపు అన్నీ మరిచి కాలక్షేపం చెయ్యగలుగుతున్నాడు.

''దీనికెంతఅదనంగాఇవ్వమంటావయ్యా'' మెచ్చుకోలుగా నాగభూషణరావుగారు మాట్లా




డిదే ఎంతో తృప్తిగా అనిపించింది.

"క్షమించి పనిచెయ్యనివ్వండి సార్. ఇప్పటికే నాకు జీవనోపాధి కల్పించారు. ఇంకా ఏంచేసినా మీకు ఋణపడటమే అవుతుంది" అన్నాడు.

రావుగారి సతీమణి అతన్తో మాట్లాడాలని చూస్తోంది. ఆమె కళ్ళలో ఏడాది క్రితం చనిపోయిన తన పద్దెనిమిదేళ్ళ కొడుకు మెదులుతున్నాడు. మురళిని చూస్తూంటే ఆరోజు ఎండలో పనిచేస్తున్న అతన్ని చూస్తూంటే ఆగలేక వెళ్లి "బాబూ" అంది.

లేచి నిల్చున్నాడు. "ఇంత ఎండలో చెయ్యకపోతే సాయంత్రం చేసుకోకూడదూ" అనునయంగా అంది.

"లేదమ్మా. నాకేంఎండగాలేదు. ఇప్పుడు నాకు ఖాళీగానేఉందిగదా! సాయంత్రం మరో పనిచేసుకోవచ్చు. మీ కెండ తగుల్తుందమ్మా, లోపలి కెళ్ళండి'' అని అనడంతో కళ్ళల్లో వెలసిన కన్నీటిపొరను దాచుకోలేక వడివడిగా కదిలిపోయింది సుభద్రమ్మ.

◆ ◆ ◆

పాఠాలు చెబుతున్నంతసేపు ప్రక్కగదిలో తచ్చాడే రెండుజడల అమ్మాయిని గమనించకపోలేదు మురళీ. రెండు నెలలు సునాయాసంగా గడచిపోయాయి.

రిజల్ట్సు వచ్చాయి. మురళి సెకండ్ క్లాసులో మంచి మార్కులతో పాసయ్యాడు. ఇంటిల్లిపాదీ ఆనందించారావేళ.

ఆ రోజునుండి ఎమ్. ఏ. లో సీటుకోసరం తిరుగుతూనే ఉన్నాడు. సునాయాసంగానే సీటు వచ్చింది. హాస్టలులో సీటుకోసం నాగభూషణంగారి సహాయం కోరాడు.

"ఏరోజన్నా ఈ ఇంట్లో నీకు కష్టం కల్గితే తండ్రిలాంటివాడిని మన్నించు మురళీ.'' అని

అన్నకాతున వెళ్ళిపోతున్నప్పుడు.

చిన్నపిల్లలనిక్క మొహాలతో నిలబడ్డారు.

"అమ్మా వెళ్ళొస్తాను. మీరు నా యందు చూపిన కరుణ, ప్రేమ ఈ జన్మకు నాకు లభించిన పెన్నిధిగా ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటాను" అని దంపతులిద్దరకు నమస్కరిస్తున్నప్పుడు దుఃఖిస్తూ తల నిమరడం తప్పితే మాట్లాడలేక పోయింది సుబ్రహ్మమ్మ.

"నీ కొడుకు కాదు కదా ఎందుకంత మమత పెంచుకుని బాధపడతావు" అన్నారా యన అనునయిస్తూ. అయినా ఆమె ఆవేదన తీరలేదు, బయట కొస్తూంటే "నీ పుస్తకం" అంటూ ఇచ్చింది సుమ ఓ పుస్తకాన్ని.

అసలతను ఏ పుస్తకమూ ఇచ్చిన గుర్తు లేదు.హాస్టలు కెళ్ళాక తెరిచిచూశాడు.

"అన్నయ్యకు – సుమ" అని వుంది మొదటి పేజీలో ఓ కాగితం.

"మురళిగారికి,

మీ కంటె చిన్నదాన్ని. ఈ చొరవకు క్షమించండి, మీరు నా కేమీకారు? నేను మీ మీద ఎన్నో ఆశలు పెంచుకున్నాను. మాకు ఓ అన్నయ్య మీ వయసువాడే ఉండేవాడు. ఏడాది క్రితం హఠాత్తుగా మమ్మల నందరినీ వదిలి వెళ్లిపోయాడు తిరిగిరాని చోటుకి. మిమ్మల్ని చూడగానే అన్నయ్య తిరిగివచ్చి వచ్చే అనిపించింది. నేనంటే వల్లమాలిన ప్రేమ వాడికి. మీరు ఒక్క రోజన్నా అన్నయ్యలా ఆదరిస్తారని, నోరారా 'సుమా' అంటారని ఆశపడ్డాను. ఇంతే నే కోరేది కూడ.

"సుమ."

ఎవర్ని ఏలా అర్థం చేసుకోవాలో అన్నది మిస్టరీ. అందరికీ ఆ విద్య అబ్బదు. అందులోనూ మురళిలాటి వాడికేమి తెలుస్తుంది. నాగభూషణరావుగారి ఇంట్లో పనివాళ్ళద్వారా వారి కొడుకు విషయం తెలుసుకొన్నా, తన పరిచయం ఆ యింటి వారికి చనిపోయిన కుమారుడ్ని గుర్తు తెచ్చిందని ఎప్పుడూ అనుకోలేదు, "అమ్మ."-ఎలా ఉండేదో, ఆమె సాహచర్యం – అసలే స్త్రీ సాహచర్యం తనకు ఈనాటి సుబ్రహ్మణ్యంగారి పిలుపులో, ఆప్యాయతలో తను అమ్మను చూడగలిగాడు. ఇప్పుడు సుమ తనను అన్నగా చూస్తుందని తెలిసింది. ఏదో అనిర్వచనీయమైన తృప్తి ననుభవించాడు ఆ రాత్రి.

• • •

పాఠాలు మొదలు కాకముందునుండీ అందరికీ భిన్నంగా లైబ్రరీలో పుస్తకాలతో కూర్చునే మురళికి అందరూ తోచిన నిక్‌నేమ్ సరదాకొద్దీ పెట్టుకొన్నారు. తానేదీ మనసారా ఎప్పుడూ ఆనందించ లేదు. ఎదుటి వాళ్ళానందిస్తే చెడగొట్టడం అతనికిష్టం లేదు. అతని బాధల్లా ఇంతమంది అపహాస్యానికి పాలు కావడానికి తనే దొరికాడా అని.

చదువు నెప్పుడూ అశ్రద్ధ చేయలేదు. దానికి మించిన వ్యాపకమేమీ అతనికి లేదు. అప్పుడప్పుడు నాగభూషణరావుగారింటికి వెళ్ళేవాడు. సుమ నెప్పుడూ ధైర్యంగా పలుకరించలేకపోయాడు. ఎందుకో ఆడవాళ్ళంటే బెరుకు. అయినా తను చనువు తీసికుంటే ఆ యింటి పెద్దల అభిప్రాయం ఎలావుంటుందో వారికి ఏవిధమయినకష్టం కలుగ కూడదని మనసారా కోరుకున్నాడు మురళి.

• • •

ఒకరోజు లైబ్రరీ కెళ్తుంటే తన వెనుకగానే తన క్లాసమ్మాయిలుకూడ రావడం గమనించాడు. వాళ్ళను వెళ్ళిపోనిద్దామని ప్రక్కకు తొలిగాడు. వాళ్ళు తనకు చేరువకాగానే ఓ అమ్మాయి 'హలో మురళిగారూ!' లైబ్రరీకా?' అంది. తెల్లబోయాడు. తమాయించుకుని 'అవునండీ' అన్నాడు. అంతలోనే ఇంకొక అమ్మాయి "మీకు పెళ్ళయిందాండీ" అంది. ఇదేమిప్రశ్నా అనుకుని "లేదు" అందామనుకునే లోపల ప్రక్కనే ఉన్న సారధి "ఏం కాకపోతే మీరు చేసుకుంటారా?" అని అడుకోవడంతో ఆడపిల్లలు బిరబిరా నడచి వెళ్ళారు. అప్పుడే తను సారధిని పరికించి చూడడం. కొన్నిరోజులుగా తనకు దగ్గరగా రావాలని ప్రయత్నిస్తున్న అతన్ని తప్పించు

కోబోయాడు మురళి. నవ్వుతో అతనే చెప్పాడు. తమ క్లాసులోని ఆడపిల్లలు మురళిని ముద్దుగా "ప్రవరాఖ్యుడు" అని పిలుచుకుంటారని "మరీ అంత మైల్డ్‌గా ఉంటే ఎలా గురూ!" అన్నాడు సారధి. 'నిజమే' అనుకున్నాడు మురళి.

అలా చేరువైన స్నేహమంటే ఎంతమధురమైందో తెలియ చెప్పాడు సారధి మురళికి. రెండేళ్ళు యూనివర్సిటీలో సరదాగా గడిపే అవకాశం మళ్లీ లభించదని సారధి ఎమ్. ఏలో చేరాడు. ఆ డిగ్రీ రాకపోయినా అతనికి లోటేంలేదు. వాళ్ల నాన్న వ్యాపారం జోరుగా సాగుతూ అతనికోసం ఎదురుచూస్తుంది. తన సరదాలతో మురళి నెప్పుడూ మొహమాట పెట్టలేదు. కాని సారధి ఆలోచనల కంతరాయం కలిగింది. మొదటి సంవత్సరం గట్టెక్కలేకపోయాడు. ఇక వాళ్ళ నాన్నమాటకెదురుచెప్పకుండా వ్యాపారంలో దిగాడు.

హాస్టలు వాతావరణానికి అలవాటు పడని మురళి పరీక్షలు కాగానే వేరే గది తీసికొని మారిపోయాడు. సెలవులలో ఉద్యోగం చేశాడు. నాగభూషణరావుగారు తమ ఇంట్లో ఉండలేదని ఎంతో నొచ్చుకున్నారు. మళ్లా కాలేజీ తెరిచేసరికి ఆయనకు కూడా బదిలీ అయి కుటుంబంతో సహా వెళ్ళిపోయారు.

* * *

ఫైనలియరులో మళ్ళీ ఒంటరివాడయ్యాడు. మాస్టారి స్మృతి అతన్ని వీడిపోలేదు. ఎప్పటికయినా ఆయన తిరిగి వస్తారని, చూడగలనని ఆశ.

కాలేజీ, లైబ్రరీ తనగది తప్ప మరో లోకం లేదన్నట్లు కాలం గడపసాగాడు. ప్రొఫెసరు చెప్పిన దానికన్నా ఎప్పుడూ ఓ పాఠం ముందుగానే ఉండేవాడు. వాళ్ళ మెచ్చుకోళ్లకూడా అతను యధాలాపంగానే స్వీకరించేవాడు.

ఒకరోజు సాయంత్రం కాలేజీనుండి గదికి నడిచి వెళుతున్నాడు. ఎప్పటిలానే ఆలోచనలు చుట్టుముట్టాయి. ఒక్కసారిగా కారు హారన్ వినబడితే అదిరిపడ్డాడు. ప్రక్కగా వచ్చి కారు ఆగింది. "భయపడ్డారా మురళీ! రండి మీ రూం దగ్గిర డ్రాప్‌చేస్తాను" అంది. ఎవరా అని తేరిపార చూశాడు. తన సహాధ్యాయిని మంజులవాణి. "థాంక్స్'నడచి వెళ్ళ



గలను. మీ రెండుకిలా అవస్థను కొనితెచ్చుకుంటారు? రేపు మనిద్దరిపేర్లు కలిపి ప్రచారం చేస్తారు. అప్పుడుగాని మీకు తృప్తిగా ఉండదా? నేను మగాడిని. దులుపుకు పోగలను. మీరు ఆడవాళ్ళు. మీ హితవుకోరి చెబుతున్నాను."

"థాంక్స్. మీరు నా మనసులోని మాట గ్రహించినందుకు సంతోషం, అలా లాన్స్‌లో కొంచెంసేపు కూర్చుందాం పదండి." అంది కారుదిగుతూ.

"నా మాట వినండి"

'నేనెవరిమాటా వినను. దేనికీ భయపడను.' ముందుకు నడిచింది. అనుసరించా మురళీ.

నడుస్తూ తనన్ని మాటలు ఉపన్యా ధోరణిలో అనకుండా ఉండవలసిందనుకున్నాడు.

"కూర్చుందాం." ఆమె మాటతో ఈ లోకంలో పడ్డాడు.

తన కథంతా ఆమెతో చెప్పాడు. ఆఖరికి నాగభూషణరావుగారింట్లో ఎలా పనిచేసిందీ కూడా.

"అందుకే మీ వ్యక్తిత్వాని కింకా మెరుగులు దిద్దాలనుంది" అంది.

"నాకు చెప్పుకోదగ్గ వ్యక్తిత్వం లేదని నాకు తెలుసు" దెబ్బతిన్నట్టుగా అన్నాడు.

"లేదని మీరనుకుంటున్నారు. లేకుండా ఉండడానికి వీల్లేదు. మీరు 'ఊఁ' అనండి" అంది.

అనలేనంటూ లేచివచ్చేశాడు.

ఆ రాత్రంతా నిద్రపట్టలేదు. మొదటిసారిగా స్త్రీని గురించి ఆలోచనలతో తల బద్దలుగొట్టుకున్నాడు. మంజు చక్కగా ఉంటుంది. చామనఛాయలో కళగల మొహంతో ఆకర్షణగలిగి ఉంటుంది. తన క్లాసులోని ఆడపిల్లల్లో నెమ్మదైనది. ఆమె అంటే గౌరవభావమే కలుగుతుంది, కాని ఆమె అంతస్తెక్కడ. తాను ఏవిధంగానైనా సరితూగగలడా అని చూసుకోవడానికి కూడ తగడు. కలత నిద్రలోనే మంజు విషయం మర్చిపోవటానికి నిర్ణయించుకున్నాడు.

ఆ సంఘటనలో అతని ప్రవృత్తి మరింత గంభీరంగా మారింది. మంజుకూడ అతని గాంభీర్యంచూసి మరోసారి మాట కదప సాహసించలేకపోయింది.

పరీక్షలు తరుముకుంటూ దగ్గర పడసాగాయి. అందరూ ఆ హడావుడిలో పడ్డారు. పరీక్షలు సంతృప్తికరంగా ముగించాడు మురళీ. మళ్ళీ ఉద్యోగం చూసుకున్నాడు.

ఫలితాలు తెలిసాయి. మొట్టమొదటివాడుగా పాసయ్యాడు. "ఆఁ అలా చదివేవాళ్ళకు క్లాస్ రాకపోతే యూనివర్సిటీ ఎత్తెయ్యొచ్చు" న్నారు కొందరు. మొత్తంమీద అభినందించినవారే యెక్కువ.

పేపర్లో పేరుచూసిన వెంటనే సారథీ వచ్చాడు. ఆ సమయంలో మురళికి సారథి కంటే ఆప్తులెవరూ లేరు. ముందేంచేయాలని సారథినే సలహా అడిగాడు. ఐ. ఏ. యస్. కు చదవమన్న సారథి అభిప్రాయంతో ఆర్థిక సమస్యలాలోచించి ఏకీభవించలేకపోయాడు.

మురళి ఆంతర్యం పసిగట్టిన సారథి "కావలసిన డబ్బు నా దగ్గర అప్పుగా తీసుకో. నేనేం అభ్యంతరం పెట్టనులే. అప్పు తీర్చేద్దుగాని" అన్నాడు.

ఢిల్లీ కోచింగ్ సెంటర్‌కు అప్లయిచేసాడు సారథి బలవంతంతో. వెళ్లేంతవరకు చేస్తున్న ఉద్యోగాన్ని వదలలేదు.

ఒకరోజు మంజులవాణి కనబడింది. కుశల ప్రశ్నలయ్యాక ఢిల్లీ వెళ్ళదలచుకున్న సంగతి తెలిపాడు. "సంతోషం. తప్పకుండా నెగ్గి తీరుతారు" అంది.

అతను వెళ్లేరోజున సారథితప్ప స్టేషనులో వీడ్కోలివ్వడానికి మరెవరూలేరు. నాగభూషణరావుగారు తమ సంతోషం తెల్పుతూ, డబ్బు కావలిస్తే మొహమాట పడకుండా వ్రాస్తుండమని ఉత్తరం వ్రాసారు. నిజంగానే మొహమాటపడ్డాడు మురళీ.

ఢిల్లీ వెళ్లినా అతని కార్యక్రమం మాన

లేదు. క్రొత్త వ్యాపకాలేమీ ఒంటబట్టలేదు. ఎప్పటిలాగే చదువుకే ప్రాముఖ్యత నిచ్చాడు.

ఎప్పుడూ తను కావాలని అడగకముందే సారథి డబ్బు పంపేవాడు. ప్రతి ఉత్తరం లోనూ 'డబ్బు కిబ్బంది పడకు, నీకోసం నేను న్నాను. ధైర్యంగా ఉండు' అని వ్రాసేవాడు సారథి. ఏ జన్మల అనుబంధమో అని తృప్తిగా నిట్టూర్చేవాడు మురళి. ఒక్కోసారి ఏ ఉద్యోగంలోనయినా స్థిరపడిపోయుంటే తన కాళ్ళమీద తను నిలబడగలిగేవాడనిపి స్తుండేది.

రోజులు దొర్లిపోయాయి. తను ఏం అనుకున్నా, అనుకోకపోయినా జీవితంలో సునాయాసంగానే డిగ్రీ సాధిస్తున్నాడు. ఈ ఆశీర్వాదం అంతా మాస్టారిదేనని అతని భావం. పరీక్షలవగానే వెంటనే హైదరాబాదువచ్చి ఉద్యోగంలో చేరాడు. సారథి "కొన్ని రోజులు పాటు సరదాగా తిరుగుతూ విశ్రాంతి తీసికో ఉద్యోగం చూసెయ్యవచ్చు" అన్నాడు.

"ఇంకా నీ ఋణాన్ని ఎంతవరకు పెంచమంటావు? ఇలా ఉండనీవే నాకు తృప్తి. సారథీ క్షమించు" అన్నాడు మురళి. ఇంకా ఎక్కువ మాట్లాడితే వేదాంతం వర్ణిస్తాడని అంతంత పెట్టలేదు.

అనుకున్నదే సాధించాడు. సారథి ఆనందం పట్టలేకపోయాడు. ఆరోజు మిత్రులం దరికీ పార్టీ ఇచ్చేశాడు. మురళిని వాళ్ళకు పరిచయం చేశాడు. అంతమందిలో ఇబ్బందిగా అనిపించింది మురళికి. వాళ్ళంతా వెళ్ళిపోయాక హాయిగా ఊపిరిపీల్చుకున్నాడు.

'ఇలా అయితే ఎలా బ్రదర్! రేపటి నుంచి ఇలాంటి వాళ్ళెంతమందితోనో మాట్లాడాలి."

"అవి అన్నీ అలవాటయినప్పుడే అదీ అల వాటవుతుందిలే సారథీ" అని జవాబిచ్చినా తన మొహమాటం తన్ను పదిమందిలో మెలగనివ్వదేమో అని తనకే సందేహం కలి గింది. ఇంటర్వ్యూకి ఢిల్లీ వెళ్ళాడు. తిరిగి వచ్చి, సారథిని నొప్పించలేక అతనితోనే ఉన్నాడు. మాటల సందర్భంలో సారథి చెప్పాడు, మంజుకూడ ఐ. ఏ. యస్. పరీక్ష వ్రాసిందని, కాని ఇంటర్వ్యూలో తప్పిందని.

ఆరాత్రి మరోసారి మంజులవాణి మురళి మనోభావాల్ని ఆక్రమించుకుంది. ఆమె పెళ్లి చేసుకోకపోవడానికి తనే కారణమా?

ట్రైనింగ్ ఆర్డర్సువచ్చి వెళ్లిపోతున్న ప్పుడు, ఒక్కసారి మంజును కలుసుకుంటే బాగుండేదనిపించింది. సారథి సంతోషంగా వీడ్కోలిచ్చాడు.

మురళి ఆలోచనలు మాస్టారిమీదనే ఉన్నాయి. బహుశః ఆయన్ని తనిక కలుసుకో లేడేమో. తనను ఉన్నత స్థితి ఆయన మాట బలంవల్లనే వరించింది. అయినా చూసి ఆనం దించడానికి ఆయన ఉండికూడ తనకులేకుండా పోయారు.

తరువాత మొదటిసారిగా తను ఉద్యోగం చేసింది నాగార్జునసాగర్‌లోనే. సారథి అప్పు పట్టుదలగా తీర్చేశాడు.

ఇప్పుడు తనకన్నీ ఉన్నాయి. కాని ఇంకా ఏదో కావాలి ఆఫీసుపనులు, క్లబ్బులు. ఆఫీ సర్లు ఈ వాతావరణానికి తను ఇమడలేదు.

* * *

ఎక్కడో పిడుగు పడింది.

ఉలిక్కిపడ్డాడు మురళి. వాస్తవ ప్రపంచం లోనికి వచ్చాడు. లైట్లు వెలుగుతున్నాయి. మరో ఉరుము. ఎదురుగా మంజులవాణి లేదు. ఒకనాడు తనకు సర్వస్వమూ అర్పించ బోయిన మంజు ఇంకా తన నభిమానిస్తుందా?

టైము చూశాడు. పదకొండు దాటిపో యింది. లేచి వరండాలో కెళ్ళాడు. "అమ్మ గారు లైట్లు రాగానే వెళ్ళిపోయారు బాబూ." దేవయ్య అడక్కుండానే చెప్పాడు.

"సరే పడుకో నేను భోజనం చెయ్యను."

గదిలోకొచ్చి పడుకున్నా అంతులేని ఆలో చనలు నిద్రను జేరనివ్వలేదు.

ఏంచెయ్యాలి? ఇన్నాళ్ళకు తన హృదయం తనకు తెలుస్తోంది. మంజుని తనే అడిగితే? ఒకసారి ఆమె అడిగి భంగపడింది. ఆ జ్ఞాప

కంతోనే తన్ను దూరంచేస్తుందేమో! అంత హోదా, పదవీ వదులుకుని తనతో వివాహాని కంగీకరిస్తుందా?

మూడు....నాలుగు. కళ్ళల్లో మంజు మెదుల్తుండగా కళ్లు మూతలు పడ్డాయి. అలవాటు ప్రకారం అరగంటలకే మెలకువ వచ్చింది. మనస్సు ప్రశాంతంగా ఉంది, బహుశః తన నిర్ణయానికేనేమో.

స్నానాదికాలు కానిచ్చి రెస్టుహవుస్‌వేపు నడిచివెళ్ళిపోయాడు, దేవయ్య వెనకాలే బయలుదేరాడు.

మురళీ అతన్ని అవసరం లేదని పంపివేసాడు.

అమ్మగారు గదిలో ఉన్నారని ముందు గదిలో కూర్చొబెట్టాడు ప్యూన్. అంతలోకే తలుపు తెరచుకొని "సామాన్లు జీపులో పెట్టు రామయ్యా" అంటూవచ్చిన మంజు మురళిని చూసి ఒక్కక్షణం ప్రాన్పడిపోయింది.

"అవును మంజూ! నేనే. ఒకనాడు నీ హృదయాన్ని విప్పి నా ముందుంచావు. ఆ నాడు దాని విలువ తెలియలేదు. ఈ రోజు నిన్ను మనసారా పొందనిమ్మని కోరుకుంటున్నాను. మరోసారి విధి నాకనుకూలించి నిన్ను నాదగ్గర చేర్చింది. ఎప్పుడూ ఎక్కువ ప్రయత్నంలేకుండానే అన్నిట్లోనెగ్గుతున్నాను. నీవు సమ్మతిస్తే నిజంగా నే నదృష్టవంతుణ్ణని నమ్ముతాను మంజూ!"

అతన్నిక మాట్లాడనివ్వలేదు, అచేతన కాబోతున్న మంజును చేతులు చాచి పట్టుకున్నాడు.

◆ ◆ ◆


మంజు రిజైన్ కారణంగా మురళిని అదే స్థానంలో ఉంచడమైనది. మంజుకి జరిగిందంతా ఒక కల.

'అనాథను పెంచుకుంటా నన్నావుకదూ మంజూ. నన్ను పెంచుకుంటావా?'

'నేనుండగా మీరనాథ ఎలా అవుతారు? నాకు మీరు మీకు నేను ఉన్నాము మనం అదృష్టవంతులం." అంది మంజు నిండుగా నవ్వుతూ.

"అవును, నేనదృష్టవంతుణ్ణే. సుమా, సారధీ నాకు దేవుడిచ్చిన సోదరి సోదరులు. మాస్టారి కరుణ, నీ ప్రేమ నన్నదృష్టవంతుణ్ణి చేశాయి మంజూ" ఆమె గుండెల్లో తలదాచుకుంటూ అన్నాడు మురళి.

★




ఉద్యోగం రాకముందు —— వొచ్చిన తర్వాత